Volume 6, Issue 4(5), April 2017

# International Journal of Multidisciplinary Educational Research

**Published by**
Sucharitha Publications
8-43-7/1, Chinna Waltair
Visakhapatnam – 530 017
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

# C O N T E N T S

**Volume 6** **Issue 4(5)** **April 2017**


| S. No | | Pg. No |
|---|---|---|
| 1. | Herman Hesse's *Siddhartha:* Travelling Through Time to Tranquil Transcendence<br>**Indrani Singh Rai** | 1 |
| 2. | Paul Ricouer's Hermeneutics of Demysticification<br>**Joseph Manuval.V and R. Lekshmi** | 7 |
| 3. | A Study of Social Status of Women and Men<br>**K. Vijayalaxmi** | 19 |
| 4. | Christian Missionary Works in Tirunelveli – A Study<br>**K.Geethanjali and R. Soundara Rajan** | 30 |
| 5. | Impact of Empowered Women on their Family in Chittoor District, Andhra Radesh<br>**P. Paramasivan and K.Ramakrishnaiah** | 38 |
| 6. | Art and Architecture of Arthanareeswarar Temple in Tiruchengode - A Study<br>**K.Kumareasan** | 54 |
| 7. | Role of Yoga on Human Health<br>**Gotlamitta Venkatramana Reddy and E. Eswara Reddy** | 67 |
| 8. | Review of Environmental Management System Standards<br>**Prem Kumar Dara** | 78 |
| 9. | Nayantara Sahgal As A Social Reformer<br>**Podalapalli Babu and Shodavaram Swarnalatha** | 86 |
| 10. | Irrigation Policy of East India Company in Northern Circars<br>**P.Gopal Reddy** | 91 |
| 11. | తద్భవాలు<br>**డా. నడపన వేంకటేశ్వర రావు** | 100 |
| 12. | Empowerment of Indian Women through Education<br>**K.Swarnalatha** | 114 |

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 6, ISSUE 4(5), APRIL 2017

# తద్భవాలు

డా. ఎడవిఎస వేంకటేశ్వర్రాము
ఎం.ఏ.(తెలుగు), ఎం.ఏ.(లంగ్విస్టిక్స్), ఎం.ఫిల్., పిహెచ్.డి.
్డర్ ఇన్ తెలుగు,
శ్రీ త్డీఎల్ల సతయన్రాయణ మ్ఘాఎ వ్భుతఎ కళాశాల, పాలకొల్లు, ఎ.గో.జిల్లల.

తెలుగు భాష మీద పూర్వ కాలం నుంచి అన్య భాషల ప్రభావం ఉంది. సంస్కృత ప్రాకృతాల ప్రభావం మరీ అధికంగా ఉందని వేరే చెప్పనక్కర్లేదు. ఈ ప్రభావం 'తెలుగు సంస్కృత భాషాజన్యం' అని మనం చాల కాలం దృఢంగా నమ్మిన భాషా సిద్ధాంతానికి దారి తీసింది. ఈ సంస్కృత ప్రాకృత భాషల నుంచి శబ్దాలు తెలుగులోకి తత్సమ తద్భవ రూపాలుగా ప్రవేశించినాయి. పదాలు కేవలం ప్రత్యాయాలను మాత్రం గ్రహించి శాబ్దికంగా ఏ మార్పును పొందనట్లయితే వాటిని తత్సమాలని, తెలుగు భాషా వర్ణ సంయోజన నియమావళికి అనుగుణంగా శాబ్దికమైన మార్పుని పొందినట్లయితే వాటిని తద్భవాలని అంటారు. ఈ తద్భవాలను నిరూపించేటప్పుడు సంస్కృత ప్రాకృతాలను సమీప మాతృకలుగా స్వీకరించాలి. ఈ తద్భవాలను సంస్కృతభవాలని ప్రాకృతభవాలని రెండు రకాలుగా విభజించవచ్చు. నిర్వచనోత్తర రామాయణ భాషలో తద్భవాలు ఏర్పడే విధానం గురించి చర్చించబడుతుంది.

## I. ప్రాకృతసమప్రాకృతభవముల ధ్వని పరిణామం:

### పదాది స్వరాలు:

అ > అ సమీప మాతృకలోని పదాది అకారం తెలుగులో అకారంగానే నిలుస్తుంది.

| సంస్కృతం | ప్రాకృతం | తెలుగు |
|---|---|---|
| అంతః | అంతో | అందము – 6:128 |
| ఆఃకష్టమ్ | అకట్ట | అకట – 2:59 |
| అక్ష | అక్ష | అక్కు – 2:24 |
| అగ్రియ, అర్గ్య | అగ్గ | అగ్గము – 5:104 |
| అగ్ర + ల | అగ్గల | అగ్గలము – 5:112 |
| అగ్ని | అగ్గి, అగ్గీ | అగ్గి – 3:63 |
| అటవీ | అడవీ | అడవి – 9:51 |
| అలీక | అలియ, అలీగ, అలీయ | అడి – 4:84 |
| అనీక | అణియ, అణీయ | అని – 2:12 |
| అనుకూలమ్ | అణుగూల | అనుగులము - 8:105 |

Volume 6, Issue 5(8), May 2017

# International Journal of Multidisciplinary Educational Research

**Published by**
Sucharitha Publications
8-43-7/1, Chinna Waltair
Visakhapatnam – 530 017
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

## C O N T E N T S

Volume 6 Issue 5(8) May 2017

| S. No | | Pg. No |
|---|---|---|
| 1. | India is Transforming into A Digitally Empowered Society<br>**S.S.S.Durga Ganesh** | 1 |
| 2. | Barriers to Communication : How to Overcome Them<br>**K.V. Ratna Kumar** | 17 |
| 3. | Women's Madrasa Education in Hyderabad<br>**Md. Mujeebuddin and Farhath Sultana** | 22 |
| 4. | Oppressed Voices<br>**D. Krishna Kumari** | 37 |
| 5. | Women Empowerment- Economic Development<br>**A.B.Santhi** | 43 |
| 6. | Democratic Decentralization and Panchayati Raj Institutions in India: A Historical Perspective<br>**Nithya N.R**. | 56 |
| 7. | Farmers' Willingness to Pay for Community Forestry in Ilu Aba Bora Zone, South West Ethiopia: Application of Contingent Valuation Method<br>**Belay Kasaye and Satya Narayan Sing** | 85 |
| 8. | Various Aspects of Quality Education & Teachers<br>**Anil Kumar Agnihotri** | 107 |
| 9. | Resilience and Teacher Effectiveness<br>**Ravindranath K. Murthy** | 117 |
| 10. | Biochemical Characterization and Genetic Variability among Twenty-Five Bambara Groundnut Accessions of Ghana<br>**Donkor. Esther Fobi, Andargachew Gedebo and Nyadanu. Daniel** | 125 |
| 11. | The Interplay between Teachers' Belief and their Communicative Grammar Teaching Practices: The Case of Hasset Acadamy<br>**Bedilu Teka** | 138 |

| | | |
|---|---|---|
| 12. | Teaching English Communication to Engineering Students – Problems &Perspectives<br>**Ambati Suribabu** | 156 |
| 13. | Formation of Tatsamas<br>**N.Venkateswararao** | 164 |
| 14. | Tatra Sloka Chatustayam<br>**Ommi Rama Rao** | 173 |
| 15. | Rights and Corporate Social responsibilities and Ethical Values in Indian Ancient Traditions<br>**Ommi Rama Rao** | 173 |
| 16. | Political Participation of Scheduled Castes in Municipal Elections of Srikakulam District 2005/2007-2014: A Study<br>**S.Dharma Rao** | 187 |
| 17. | The Metaphysical and Religious Position of Vethathiri Maharishi<br>**A.V.Krishana Rao** | 201 |
| 18. | A Study on Tribal Economy in the Agency Area of Visakhapatnam District<br>**V. Sudhakara Rao** | 207 |
| 19. | Effects on Selected Motor Fitness Components in Telangana State Social Welfare Residential School (Girls) on Yogasanas and Aerobic Physical Activities in Mahaboobnagar District: A Comparative Study<br>**T. Sreenivasulu and M. V. Srinivasan** | 221 |
| 20. | Working of Mulkanoor Women's Cooperative Dairy - A Case Study<br>**A.Thirupthi** | 231 |
| 21. | pportunities and Challenges of FDI in Indian Retail Sector<br>**Sherin.K** | 248 |

# తత్సమపదనిర్మాణం (Formation of Tatsamas)

**డా. నడపన వేంకటేశ్వర రావు**
**రీడర్ ఇన్ తెలుగు,**
**శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల,**
**పాలకొల్లు, ప.గో.జిల్లా.**

సంస్కృతంలో శబ్దాన్ని అనుసరించి లింగ విభజన రూపొందగా ఆంధ్రంలో అర్థాన్ని అనుసరించి లింగవాచక విభాగమేర్పడింది. లింగ నిర్మాణంలో ఇలాంటి భేదం ఉండటంవల్ల సంస్కృత ప్రాతిపదికలకు ఆంధ్రంలో లింగబోధక ప్రత్యయాలు చేరి తత్సమాలు ఏర్పడుతున్నాయి. సంస్కృతంలోని ప్రకృతులు ఆంధ్రంలో తత్సమంలో ప్రకృతులయ్యేటప్పుడు కొన్నిచోట్ల కొన్ని మార్పులకు లోనవుతాయి. వాటిని గమనించినట్లయితే తత్సమ పదనిర్మాణక్రమం సులభంగా అర్థమవుతుంది. నిర్వచనోత్తర రామాయణం ఆధారంగా తత్సమ పద నిర్మాణం ఇక్కడ చర్చించబడుతుంది.

**1.అజంత ప్రాతిపదికలు:**

<u>అకారాంత మహద్వాచకాలు:-</u> సంస్కృతంలోని పుంలింగ ప్రాతిపదికలు సాధారణంగా తెలుగులో మహద్వాచకాలైనప్పుడు వాటికి '-ం డు/-ఁడు ' అనే లింగబోధక ప్రత్యయాలు చేరతాయి. అప్పుడు స్వరసామరస్యం (Vowel Harmony) వల్ల ప్రాతిపదికాంతమైన 'అ'కారం 'ఉ'కారంగా మారుతుంది.

1. పరుష పరాక్రముండు – 1:28
2. కేశవ సన్నిభుండు – 1:32
3. లక్ష్మణుండు – 1:72
4. రఘునందనుండు – 1:84
5. యశోధనుండు – 1:23
6. బుధనిస్తారకుఁడు – 1:23
7. దశరథ భూపాలుఁడు – 1:64
8. గంభీరుఁడు – 1:86 మొ॥

2. అకారాంత పుంలింగ శబ్దాలు కొన్ని మహద్వాచకాలైనప్పుడు వాటికి ఏ విధమైన లింగ బోధక ప్రత్యయాలు చేరకుండా కూడా రూపాలు ఏర్పడతాయి.

దూత – 2:100

సాహిత్య

# ప్రస్థానం

నవంబర్ 2018

వెల రూ. 20



సాహితీస్రవంతి



విజయవాడ సమీపంలోని చారిత్రాత్మక ఉండవల్లి గుహ. క్రీ.శ. 6, 7 శతాబ్దాలలో రాతిని తొలిచి నిర్మించారు.

## ఈ సంచికలో ... సాహిత్య ప్రస్థానం నవంబర్ 2018

### కథలు

నికా – షేక్ హుసేన్ సత్యాగ్ని.......................... 5
పాపం పసివాడు – పత్తి సుమతి.......................... 24
మట్టిపెల్ల వాసన – విజయ్..... .......................... 35
వెన్నెల కురిసిన రాత్రి – టి.వి. .......................... 45

### కవితలు

ఓ నిశీధి రాత్రి – లోసారి సుధాకర్......................4
సొగసు – పద్మావతి రాంభక్త..............................9
మనిషి, పుట్టుక, పెండ్లి – డా॥ కత్తి పద్మారావు........ 10
గంగ నుండి ఓల్గాకు – డా॥ దిలావర్.................. 14
నీ తల(ం)పున – ప్రసన్నరామ.......................... 14
మట్టి దీపాలు – డా॥ ఉదారి నారాయణ................ 19
గీతామృతం – అల్లూరి గౌరీలక్ష్మి.......................... 19
వాడు నా తమ్ముడు – కెంగార మోహన్................ 22
తెల్ల కాగితం – దార్ల వెంకటేశ్వర రావు..................23
నువ్వే ఓ మహాత్ముడివి – మాధవి పిన్నమనేని......... 23
మానని గాయాల సెగ – సునీత గంగవరపు........... 27
ప్రజాగ్రహం – పుట్టి గిరిధర్............................. 27
ఊరి చివర – జాని. తక్కెడ శిల.......................... 34
ఇదే నేటి నిజం – హరి అంబటి......................... 34
మౌనరాగం – సి.ఎస్. రాంబాబు........................ 43
ఆశచావని కృషీవలుడు – వి. రవీంద్రరెడ్డి............. 44
ఊరి మధ్యలో బొొండ్రాయి – జె.బి. చరణ్.................49
దండించాల్సిందే – డా॥ కప్పగంతుల మధుసూదన్....52


### వ్యాసాలు

సాహిత్య ప్రస్థానం అక్టోబర్ నెల పురస్కారాలు ........ 9
ధర్మపత్ని రాజ్యలక్ష్మమ్మ
– శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ.. 11
దళితుడే రాసిన తెలుగు దళిత నవల 'నవయుగం'
– డా॥ పొదిలి నాగరాజు......... 15
నా బాల్యమే నా జీవితనౌకకు తెరచాప
(ఇంటర్వ్యూ: విజయ్)– డా॥ శాంతినారాయణ.... 20
జీవితం లోంచి.. పుస్తకాల్లోంచి..– మాగ్జిం గోర్కీ..... 28
కవిత్వపు మూడోకన్ను 'వై' కవిత్వం
– అక్షరమాలి సురేష్............. 32
అట్టడుగుల ఆగ్రహ ప్రకటన 'నీలవేణి' కథాసంపుటి
– ఎమ్వీ రామిరెడ్డి................. 39
సుగంధాలు వెదజల్లే 'వికసిత దళితం'
– జంధ్యాల రఘుబాబు........... 50
మనసు పొదల్లో వెల్లువెత్తిన కవిత్వం
– వై. హెచ్.కె. మోహన్‌రావు..................... 54
స్వీకారం.................................................... 56
అలరించిన అనంత పుస్తక సంబరాలు
– డాక్టర్ యం. ప్రగతి........................... 59
డైరీ ........................................................ 60

## కవిత

## ఓ నిశీధి రాత్రి

- లోసారి సుధాకర్



*నిశబ్దపు అలజడిలో*
*కలల వంతెన నిర్మించాను*
*దుఖః ప్రవాహాన్ని దాటడానికి*
*ఏ దేవదూత సత్య బోధ చేయలేదు*
*ఏ మునీ జ్ఞానమార్గం చూపలేదు*

♦

*బాధల సుడిగుండాల్లో మునిగి పోతున్న నన్ను*
*ఆమె ఆ కరుణామయి తన చిటికెన వేలితో*
*నా కనురెప్పల్ని దయతో ముద్దాడింది*
*అప్పుడే తెలిసింది*
*కన్నీళ్లకు ఆనందబాష్పాలకు*
*మధ్య దూరం*
*అంతలో ఆమె మెరుపులా మాయమైంది ?*

♦



# దళితుడే రాసిన తెలుగు దళిత నవల 'నవయుగం'

- డా॥ పొదిలి నాగరాజు
9052038569

తెలుగు నవలా సాహిత్యంలో దళిత నవలల స్థానం పరిమితమేనని చెప్పాలి. తొలి తరంలో దళిత నవలను దళితేతరులు సంఘసంస్కరణ భావజాలంతో రాశారు. దీనికి గాంధీజీ హరిజనోద్ధరణ కారణంగా ఉండవచ్చు. జాతీయోద్యమ కాలంలో గాంధీగారి సంస్కరణ కార్యక్రమాలలో హరిజనోద్ధరణ ప్రముఖపాత్ర వహించింది. ఈ నేపథ్యపరంగా దళితుల దుర్భర జీవితాన్ని నవలల ద్వారా చిత్రించటానికి ఆనాటి ప్రముఖ నవలా రచయితలు ఎంతోమంది ముందుకువచ్చారు. వారిలో తల్లాప్రగడ సూర్యనారాయణ (హేలావతి – 1913) తొలి దళిత నవలా రచయితగా గుర్తించాం. వీరికి కొనసాగింపుగా వేంకట పార్వతీశ కవుల (మాతృమందిరం – 1918), వేలూరి శివరామశాస్త్రి (ఓబయ్య – 1920), ఉన్నవ లక్ష్మీనారాయణ (మాలపల్లి – 1922) మొదలైన మేటి రచయితలంతా దళితేతరులైనప్పటికీ దళిత నవలలను రచించారు. ఒక దళితుడు తమ దళితుల జీవితాన్ని నేపథ్యంగా చేసుకొని రచించిన నవలే 'నవయుగం', ఈ రకం రచయితల్లో చెప్పుకోవాల్సిన దళిత రచయిత మధురకవి పాలా వెంకట సుబ్బయ్య. ఈయన దళితుడు. తమ దళిత జీవితాన్ని ఇతివృత్తంగా చేసుకొని 'నవయుగం' నవలను రచించాడు.

మధురకవి పాలా వెంకట సుబ్బయ్య నవంబర్ 11,1913లో కడప జిల్లా రైల్వేకోడూరులో జన్మించాడు. క్రీ.శ. 1951లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసన సభ్యులుగా పనిచేశారు. పద్యకావ్యాలు, నవలలు, నాటకాలు, కథా సంపుటాలు, ఖండకావ్యాలు లాంటివి సుమారు నలభై పై చిలుకు గ్రంథాలను రచించాడు. 'రాజహంస' అనే గ్రంథమాలను స్థాపించి ఈయన రచనలే కాకుండా ఇతరుల రచనలను కూడా ముద్రింపచేసాడు. 'నవయుగం', నవలకు కాస్త ముందూ వెనుకా ఇలాంటి ఇతివృత్తంతోనే ఆదర్శం, బలిపీఠం, నైమిశారణ్యం లాంటి నవలలు, పడిపోతున్న అడ్డుగోడలు లాంటి నాటికలు వచ్చాయి. రాయలసీమ లోకి కడప జిల్లా ప్రాంతంలో కుల వ్యవస్థ, అంటరానితనం పెట్టనిగోడలా ఉండేవని నవయుగం నవల వల్ల తెలుస్తుంది.

మనిషిని మనిషిగా గుర్తించడం మానవత్వం, ఒక జాతి ఉన్న స్థానం నుండి ఒక్క అడుగైనా ముందుకు వేయగలగడం ఆధునికం. మానవత్వంతో ఆధునికతను అందిపుచ్చుకోవడమే మానవజాతికి నవయుగం. కాలాన్ని బట్టి వ్యక్తులు, వ్యక్తులను బట్టి సామాజిక జీవన మనుగడ మారుతూ ఉండడం సహజం. ఏకత్వంలో భిన్నత్వాన్ని సాధించిన భారతదేశంలో కులవ్యవస్థ శాశ్వతంగా వేళ్ళూనుకొని పోయింది. ఇది మనిషికి మనిషికి మధ్య అంతరాలను సృష్టించింది. అస్పృశ్యతకు పాదులుతీసి ఊరు, మాలాడ అనే రెండు విభిన్న తీగలను పెంచి పోషించింది. అన్నదమ్ముల్లాంటి భారతీయ సమాజంలో

# SIR C R REDDY COLLEGE

**(AIDED & AUTONOMOUS)**

**ELURU - 534 007, W.G. DIST. A.P. INDIA**

కందుకూరి వీరేశలింగం శతవర్ధంతి సందర్భంగా

## అంతర్జాతీయ సదస్సు International Conference


## సాహిత్యం - సంస్కరణ దృక్పథం

### साहित्यस्य संस्करणदृक्पथः साहित्य-सुधारवादी दृष्टिकोण

**14th & 15th December 2018**

Sponsored by UGC (Autonomous Grants)

**in Association with**
**Department of Language & Culture, Govt. of A.P.**



## భావవీణ ప్రత్యేక సంచిక

International Journal of Telugu, Literary, Culture & Language Study
Special Edition. Vol - II. Dec - 2018
ISSN No. 2456-4702 (UGC approved Journal No. 42500)

**Organised by Telugu & Oriental Languages**
**(Sanskrit & Hindi)**

*Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram*

(THRICE ACCREDITED AT 'A' LEVEL BY NAAC, BENGALURU : COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE)

AN ISO - 9001:2015 CERTIFIED INSTITUTION

ISSN : 2456 - 4702
UGC Approved Journal No. 42500

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 01. కందుకూరి వీరేశలింగం సాహిత్యం - సంస్కరణ దృక్పథం | - ఆచార్య కె. ఆశాజ్యోతి | 001 |
| 02. జానపద సాహిత్యం - సంస్కరణ దృక్పథాలు | - డా. దాసర విజయ కుమారి | 005 |
| 03. అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనల్లో శైవ వైష్ణవ వైషమ్య ఖండన - సంస్కరణ | - డా. పమ్మి పవన్ కుమార్ కంకిపాటి రాజా | 008 |
| 04. గొల్లపూడి "ఋణం" - భారతీయ సంస్కృతి, సంస్కరణల దర్పణం | - డా. ఇరపని మాధవి | 014 |
| 05. ఆధునిక యుగారంభంలో తెలుగు సాహిత్యం - భాషా సంస్కరణం | - డా. గోనిపాటి ధర్మారావు | 018 |
| 06. భండారు అచ్చమాంబ-సంస్కరణ వాదం | - డా. వి.త్రివేణ | 023 |
| 07. కనుపర్తి వరలక్ష్మమ్మ "శారద లేఖలు" - సంస్కరణ దృక్పథం | - డా. ఏటూరి జ్యోతి | 029 |
| 08. గురజాడ రచనలు - సంఘసంస్కరణ దృక్పథం | - డా. డి.ఉదయకుమారి | 033 |
| 09. తెలుగు సాహిత్యంలో ప్రబంధ కేతనం - జయధ్వజం | - డా. జి.భాస్కర్ యాదవ్ | 035 |
| 10. ఆధునిక తెలుగు కవిత్వం - సంఘసంస్కరణ దృక్పథం | - డా.వి.గోపాల | 039 |
| 11. గిడుగు వ్యాసావళి - విశ్లేషణ | - తోట వెంకటస్వామి | 043 |
| 12. సంఘసంస్కరణ దృష్టి - కందుకూరి | - డా.డి. జ్యోతమ్మ | 048 |
| 13. కందుకూరి ప్రహసనాలు - సంఘసంస్కరణ | - డా॥ దొంతరాజు లక్ష్మీనరసమ్మ | 050 |
| 14. ఆంధ్రబౌద్ధ సాహిత్యం - సంస్కరణదృక్పథం | - డా. కొండ రవి | 053 |
| 15. వెలుగుజాడ గురజాడ గురజాడ రచనల్లో సంస్కరణాదృక్పథం | - కుమారి లంకపల్లి జయశ్రీ | 057 |
| 16. ప్రబంధాలలో సంస్కరణాదృక్పథం | - మేడసాని శ్రీనివాసరావు | 059 |
| 17. సంస్కర్ణోద్యమంలో తరించిన సాహితీమూర్తి - కందుకూరి | - సంగినీడి రవి కుమార్ | 062 |
| 18. శతకసాహిత్యము సంస్కరణాదృక్పథము | - డా. అద్దంకి సుబ్బలక్ష్మి | 064 |
| 19. అన్నమయ్య సాహిత్యంలో - సమాజ దృక్పథం | - డా. అల్లంశెట్టి నాగజ్యోతి | 068 |
| 20. సంస్కరణవాది - కందుకూరి | - అల్లు పుష్పలత | 072 |
| 21. సమాజం, సాహిత్యాల సంస్కరణ కర్త వీరేశలింగం | - డా.బి. నాగశేషు | 074 |
| 22. సంస్కరణ దృక్పథంలో వేమన, గురజాడలు - తాత్విక పరిశీలన | - డా. బి. సుబ్బలక్ష్మి | 077 |
| 23. ఊరబావి, విపర్యం కథల్లోని సామాజిక దృక్పథం | - శ్రీమతి బలువూరి మరియమ్మ | 080 |
| 24. వేమన కవిత్వం - సంస్కరణ దృక్పథం | - బేతపూడి సుబ్బారావు | 083 |
| 25. ఆధునిక తెలుగు సాహిత్యము - సంస్కరణలు | - డా. చామర్తి రమాదేవి | 090 |
| 26. గురజాడ కథానికల్లో సంస్కరణ దృక్పథం | - డా. చిలకా అనిత | 093 |
| 27. ఆధునిక కవులు - సంఘ సంస్కరణ దృక్పథం | - డా. డి. సత్యలత | 095 |
| 28. పామర్రు మండల జానపద గేయ సాహిత్యాంశాలు స్త్రీల పాటలు మరియు సంస్కరణా దృక్పథాలు | - దార భాగ్యవేణి | 101 |
| 29. అభినవాంధ్ర వెలుగుజాడ కందుకూరి వీరేశలింగం | - దాసరి శారద | 106 |
| 30. కందుకూరి వీరేశలింగంగారి ప్రహసనాలు సామాజిక స్పృహ | - డా. డి. నారాయణరావు | 109 |
| 31. శ్రీపాదవారి నాటకాలు, నాటికలు - సంస్కరణాదృక్పథం | - డా. చామర్తి అన్నపూర్ణ | 113 |
| 32. దళిత సంస్కరణవాది - మాదిరి భాగ్యరెడ్డి వర్మ | - డా. హేమలత పుట్ల | 118 |
| 33. గురజాడ కథా సాహిత్యం - సంస్కరణ దృక్పథం - ఒక పరిశీలన | - డా. సి.హెచ్.ఎమ్.ఎస్. కుమారి | 120 |

70. వేమన మతం - సంస్కరణ దృక్పథం - డా. పొదిలి నాగరాజు 252
71. నవ్యసంప్రదాయం - తెలుగు వచన కావ్యాలు - సంస్కరణ దృక్పథాలు - పొక్కులూరి సూర్యప్రకాశ్ 260
72. సంస్కరణ రథసారధిగా సాహిత్యం - పూషడపు సుబ్బారావు 263
73. రావిశాస్త్రి 'నిజం' నాటకం - సంస్కరణ దృక్పథం - ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ 266
74. సాహిత్యము - సంస్కరణా దృక్పథం - డా. ఆర్. రామమోహనరావు 271
75. సంస్కరణాచార్యులు శ్రీరామానుజులు - డా.యస్. దివిజాదేవి 274
76. ఆధునిక తెలుగు కవుల రచనలలోని సంస్కరణాదృక్పథాలు - శ్రీమతి ఎస్. రాధా రమణ 276
77. స్త్రీ సంస్కరణను కోరుకునే ఓల్గా ఒక రాజకీయ కథ - ఢిల్లీశ్వరరావు సనపల 279
78. దళిత సాహిత్యం - సంస్కరణ దృక్పథం - షేక్ జరీనాబేగం 281
79. గురజాడ కథానికలు - సంస్కరణ - షేక్ జరీనా 285
80. గురజాడ అప్పారావుగారి సంఘ సంస్కరణ దృక్పథం - డా. శివలెంక కుమారి లక్ష్మీ సునీత 288
81. దళిత ఉద్యమ సంస్కరణ దృక్పథం - యస్. సుమ
యం.హెచ్.ఆర్.వి.యస్. మణికంఠ 291
82. శతకసాహిత్యం - సంస్కరణాదృక్పథాలు - డా. తాళ్ళపల్లి యాకమ్మ 293
83. శైవ కవిత్రయం - సంస్కరణ దృక్పథం - తంగి ఓగేశ్వరరావు 296
84. వేమన సంఘ సంస్కరణోద్యమం - ఉమ్మిడి శాంతి 298
85. వేమన సాహిత్యం - సంస్కరణ దృక్పథం - డా. వాసిరెడ్డి భవాని 301
86. నిఘంటు నిర్మాణ రంగంలో సంస్కరణలు
తెలుగులో పదప్రయోగ నిఘంటువు ఆవశ్యకత - డా. వరుగు భాస్కర్‌రెడ్డి 305
87. కవిరాజ, శ్రీ పైడిపాటి వారి 'తూణీరం' - సంస్కరణవాదం - డా. యశోద పూర్ణచంద్రరావు 309
88. దళిత కథల్లో - సంస్కరణ దృక్పథం - డా. వి. అరుణ్ 311
89. జాషువాగారి గబ్బిలం - సంస్కరణ భావాలు - డా. మెండా దేవానంద కుమార్ 314
90. గిడుగు వారి భాషా సంస్కరణ దృక్పథం - మన కర్తవ్యం - డా. కానుకొల్లు బాలకృష్ణ 317
91. శివ కవులు - సంస్కరణ భావాలు - డా. బూసి వెంకట స్వామి 320
92. అంతర్జాతీయ సదస్సులోని కొన్ని ముఖ్య ఘట్టాలు 323
93. సంస్కరణతోనే నవ వసంతం 325
94. తెలుగు భాషపై ఆలోచనాత్మక విమర్శఅవసరం పేపర్ క్లిపింగ్స్ 327

# వేమన మతం - సంస్కరణ దృక్పథం

డా॥ పొదిలి నాగరాజు
తెలుగు శాఖాధిపతి
శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల, తెలుగు శాఖ
పాలకొల్లు - 534 260, ప॥గో॥ జిల్లా.
సెల్ : 9052038569

వేమన గొప్ప సంస్కారి. ప్రాచీనకాలంలో ఆధునిక కవి. వేమన శతకం సమకాలీన సామాజిక అస్తిత్వానికి ఒక ఫోటోగ్రఫీ. ఈయన భావనలు నేటి ఆధునిక సమాజాన్ని దాటి అత్యాధునికం వైపు నడిచాయి. వేమన జీవించిన కాలమంతా ఎగుడుదిగుడు దారులే. ఈయన చూసిన సమాజమంతా ఆకలితో అలమటిస్తున్న జీవితాలే. ఇటువంటి పరిస్థితుల్లో వేమన సమకాలీన కవులవలె తోటకూరకు, దొగ్గలికి, తమిదికి కుడుముకు, తవుటికి కవిత్వాన్ని చెప్పడం ఇష్టపడలేదు. సాటి మనిషిని మనిషిగా గుర్తించకుండా సామాజిక వ్యవస్థను నాశనం చేస్తున్న వర్గాన్ని తీవ్రంగా విమర్శిస్తూ విప్లవ చైతన్యంతో సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాలని ఆంధ్రదేశమంతా తిరిగి ఆటవెలది ఆశువులతో సంస్కరణ శంఖారావాన్ని వినిపించారు. కరుడుగట్టిన ఛాందస భావజాలాలను ఛేదించాడు. ఈ సమరంలో తెలుగుపద్యానికి అభ్యుదయ భావాలను జోడించి కొత్త నడకలు నేర్పాడు. వేమన పద్యం తెలియని పండిత, పామరులే తెలుగుదేశంలో లేరనే చెప్పాలి. ఇది వేమన పద్యమేనని నిగ్గుతేల్చడంలో సి.పి. బ్రౌను నుంచి డా. ఎన్. గోపి వరకు అనేకమంది సాహితీ విమర్శకులు పరిశోధనల ద్వారా పరిశీలించినా ఇంకా వేమన పద్యాలు మిగిలేవున్నాయి. అయితే వేమన పద్యంలోని మూడు పాదాలు ఒక ఎత్తైతే వేమన మకుటం మరొక ఎత్తు. దీని తాత్పార్య రహస్యం ఇప్పటికీ అంతుపట్టడం లేదంటే అసలు సంస్కరణ వాదమంతా మకుటంలోనే వుందని తెలుస్తుంది. ఈ మకుటం చదివిన ప్రతీ పాఠకుడు పద్యమంతా తన వ్యక్తిత్వానికో, జీవితానికో చెందినట్లుగానే భావిస్తాడు. తన పద్యం చదివిన ప్రతి వ్యక్తీ తానొక వేమనగానే భావింపబడాలనేది వేమన ఆలోచన. దేశీయుల నుంచి విదేశీయుల వరకూ వేమన పద్యం విని జీవితాన్ని తెలుసుకోగలిగారంటే అదంతా మకుటం విశేషమే. వేమన ఎప్పుడో చెప్పిన ఆటవెలదుల్లో నేటి వర్తమాన మనిషి ఉన్నాడంటే అది ఒకనాటి సంస్కరణ కాదు. అన్ని కాలాలకు చెందిన సంస్కరణ. కందుకూరి, గురజాడ, శ్రీశ్రీ లాంటి వారు వేమన ప్రభావంతోనే సామాజిక కవులయ్యారు. 1914లో వేమనపై వ్యాసం రచించిన డా॥ కట్టమంచి రామలింగారెడ్డి వేమన గురించి చెబుతూ "కుటిల మతాచారములు, మూఢభక్తి, వేషధారి తనము మొదలగు వానిని దూలనాడుటయందీతండద్వితీయుడు..... వేమన యన్ననో కారణ విమర్శ శక్తి బట్టాభిషేకముంజేసిన మహాత్ముడు. ఇతని పద్యములన్నియు లోకోక్తులు" అంటూ వేమన వ్యక్తిత్వంలోని యధార్థతను చాటాడు. మతం మోసాలకు ఆనవాలుగా మారిపోయాయి, మూఢాచారాలతో భక్తి తత్పరతను దారి మళ్ళించారు, పైకి స్వామి భక్తులుగా కనిపించే దొంగస్వాములు తయారయ్యారు. వేమన వీటిని గంగలో కలిపి అంతర్గత సంస్కరణ చేయటం కోసం కంకణం కట్టుకున్నాడని కట్టమంచి వారి అభిప్రాయం. ఈయనే కాదు రాళ్ళపల్లి, నార్ల వెంకటేశ్వరరావు, మరుపూరు కోదండరామిరెడ్డి, ఎన్. గోపి లాంటి మేధావులంతా వేమన సంస్కరణ భావజాలాలను దశదిశలా వ్యాపింపచేసారు.

వేమన 17వ శతాబ్దానికి చెందిన వాడని పరిశోధకుల అభిప్రాయం. ఈయన జన్మ స్థలంపై వినిపిస్తున్నవన్నీ ఈ కాలానికి అవాస్తవాలుగానే భావించుకోవాలి. వేమనపై విస్తృతమైన పరిశోధనలు ఇంకా జరగాల్సి వుంది. అయితే వేమన కాల పరిస్థితులపైగానీ, జీవన విధానంపై గానీ కనీస అవగాహన కూడా లేకుంటే ఆయన సంస్కరణ దృక్పథం నాడి తెలియడం కష్టం. అందుకే వేమన కాలం, చరిత్రపై కొంత విహంగ వీక్షణం చేద్దాం. వేమన పద్యాలే వేమన కాలం, జీవితం తెలియజేయడానికి ఆధారాలుగా ప్రస్తుతం భావించాలి.

**నందన సంవత్సరమా**
**నందిత కార్తీక శుద్ధ పున్నమినాడే**
**వింధ్యాద్రి సేతు బంధన**
**సందున నొకవీరుడేలు చాటర వేమా**

ఈ పద్యాన్ని బ్రౌన్ ప్రస్తావించారు. దీనిని బట్టి బ్రౌను తర్వాత వచ్చిన పరిశోధకులు వేమన కాలం 17వ శతాబ్దం చివరిగానీ, 18వ శతాబ్దం మొదటగా గానీ వుండవచ్చంటున్నారు. ఇది ఊహాజనితమైన కాలమైనా ఇంతకన్నా నిర్ధారించగల